ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :197 మంగళవారం మే 12 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## యువతలో పెరుగుతున్న గుండెజబ్బులు

- మారుతున్న జీవనశైలి ఆరోగ్యానికి ముప్పు
- తక్కువ వయసులోనే గుండెపోటులు
- ఒత్తిడి, నిద్రలేమి ప్రధాన కారణాలు
- జీవనశైలిలో మార్పులు అవసరం






మే 11 (మనప్రజాప్రతినిధి): ఒకప్పుడు వృద్ధులకు మాత్రమే వచ్చే సమస్యగా భావించిన గుండె జబ్బులు ప్రస్తుతం యువతను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇరవై నుంచి నలభై ఏళ్ల మధ్య వయసు ఉన్న వారిలో గుండెపోటులు, అధిక రక్తపోటు, రక్తనాళాల సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల యువ ఉద్యోగులు, క్రీడాకారులు ఆకస్మిక గుండెపోటులతో మరణించిన ఘటనలు ప్రజల్లో ఆందోళన పెంచుతున్నాయి. ప్రస్తుతం యువత జీవనశైలి పూర్తిగా మారిపోవడం గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని వైద్యులు చెబుతున్నారు. గంటల తరబడి కూర్చుని పని చేయడం, వ్యాయామం చేయకపోవడం, ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, సరైన సమయానికి భోజనం చేయకపోవడం వంటి అలవాట్లు గుండెజబ్బులకు దారితీస్తున్నాయని పేర్కొంటున్నారు. ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం వంటి సమస్యలు కూడా చిన్న వయసులోనే పెరుగుతున్నాయి. ఉద్యోగ ఒత్తిడి, రాత్రివేళల పని విధానాలు, సరైన నిద్ర లేకపోవడం కూడా యువత ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడి పెరగడం వల్ల రక్తపోటు అధికమై గుండెపై భారం పడుతోందని హెచ్చరిస్తున్నారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వినియోగం అధికమవడం వల్ల చాలామంది రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ధూమపానం, మద్యం సేవించడం వంటి అలవాట్లు కూడా గుండెపోటుల ప్రమాదాన్ని పెంచుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. చిన్న వయసులోనే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని వెల్లడిస్తున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన నిద్రపోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా యువత ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ప్రధాని వ్యాఖ్యలపై... పొన్నం ప్రభాకర్ విమర్శలు




- ప్రజల్లో భయాందోళనలు సృష్టించారని ఆరోపణ
- తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో చెప్పాలని డిమాండ్
- బండి సంజయ్ కుమారుడి కేసులో నిష్పక్షపాత విచారణ కోరిన మంత్రి

2

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది



- ప్రధాని సభ విజయంతో ఉత్సాహంలో ఎంపీ ఈటల రాజేందర్
- ప్రజా సమస్యలు పట్టించుకునేది బీజేపీయేనని వ్యాఖ్య
- స్వదేశీ ఉత్పత్తుల వినియోగంపై మోదీ పిలుపు గుర్తు చేసిన ఈటల

హైదరాబాద్, మే 11 (మనప్రజాప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన బహిరంగ సభ విజయవంతం కావడం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కంటోన్మెంట్‌లోని గాయత్రి గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని సభకు భారీగా ప్రజలు తరలివచ్చారని, సభా ప్రాంగణం వెలుపల కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. గత పది రోజులుగా సహకరించిన మీడియా ప్రతినిధులకు ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు, అపార్ట్‌మెంట్ పాలక మండళ్లు, ఉత్తర భారత సమాజం ప్రతినిధుల సహకారంతో సభ విజయవంతమైందన్నారు. ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు భారీగా హాజరయ్యారని వెల్లడించారు. ఈ సభతో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచేది బీజేపీయేనని ప్రధాని మోదీ సంకేతాలు ఇచ్చారని ఈటల వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను నిజంగా పట్టించుకునే ఏకైక పార్టీ బీజేపీయేనని పేర్కొన్నారు. తాను సంవత్సరంలో 365 రోజులు ప్రజలకు

2

## బండి భగీరథ్ పోక్సో కేసుపై సీఎం రేవంత్ ఆగ్రహం



- డీజీపీని ప్రశ్నించిన ముఖ్యమంత్రి
- ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని ఆదేశం
- కేసుపై స్పందించిన బాలల హక్కుల కమిషన్

హైదరాబాద్, మే 11 (మనప్రజాప్రతినిధి): కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు అందినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. కేసులో వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి డీజీపీకి సూచించారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను లోతుగా పరిశీలించి పూర్తి నివేదిక అందించాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉండటంతో ఆలస్యం జరిగిందని డీజీపీ ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిసింది. కేసుకు సంబంధించిన వివరాలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇదిలావుండగా ఈ కేసుపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కూడా స్పందించింది. కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి నగర పోలీస్ కమిషనర్ నుంచి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. ఘటనపై విచారణ జరిపేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేసినట్లు సమాచారం. బాలిక హక్కుల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కమిషన్ తెలిపినట్లు తెలుస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం, తన 17 ఏళ్ల కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నాడంటూ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు శుక్రవారం రాత్రి కేసు

2

## బండి సాయి భగీరథ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



- మహిళా కమిషన్‌కు బీఆర్ఎస్ మహిళా నేతల వినతిపత్రం
- బాధిత కుటుంబాన్ని వేధిస్తున్నారంటూ ఆరోపణలు
- కేసును నీరుగార్చొద్దని డిమాండ్

హైదరాబాద్, మే 11 (మనప్రజాప్రతినిధి): మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ పై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలని కోరారు. బాధితురాలి కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ మహిళా నేతలు ఆరోపించారు. ఈ వ్యవహారంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలి కుటుంబానికి రక్షణ కల్పించాలని, న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేయాలని నేతలు డిమాండ్ చేశారు. మైనర్ బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, రాజకీయ ప్రభావాలకు లొంగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో రాజీ ఉండకూడదని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ ప్రాంతాల్లో నిరసనలు నిర్వహిస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ ఆరోపణలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబం నుంచి అధికారిక స్పందన వెలువడలేదు. వినతిపత్రాన్ని స్వీకరించిన మహిళా కమిషన్ అధికారులు విషయాన్ని పరిశీలిస్తామని తెలిపినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

# ప్రధాని వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, మే 11 (మనప్రజాప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని తెలంగాణకు వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు భావించారని, కానీ ఆయన ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించేలా మాట్లాడారని ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రధాని వస్తే గౌరవప్రదంగా స్వాగతం పలికామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. అయితే ప్రధాని “పెట్రోల్, డీజిల్ వాడొద్దు, బంగారం కొనొద్దు, వంట నూనె తగ్గించండి” వంటి వ్యాఖ్యలు చేయడం సరైందా అని ప్రశ్నించారు. ఒకవైపు దేశంలో సమర్థవంతమైన పాలన అందిస్తున్నామని చెబుతూ, మరోవైపు ప్రజలను ఆందోళనకు గురిచేసే ప్రకటనలు చేయడం తగదన్నారు.తెలంగాణకు కేంద్రం గత 12 ఏళ్లలో ఏమిచ్చిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. మెట్రో రైలు, ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు, కేంద్ర సంస్థలు వంటి అంశాలపై తెలంగాణ బీజేపీ నేతలు ఎప్పుడైనా కేంద్రాన్ని ప్రశ్నించారా అని నిలదీశారు. ఇతర రాష్ట్రాలు భారీ నిధులు తెచ్చుకుంటున్నాయని, తెలంగాణకు మాత్రం వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై కూడా మంత్రి స్పందించారు. బీజేపీ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ సీబీఐ విచారణ కోరుతున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు సిద్ధమని చెబితే ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణను అవమానించేలా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు.కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన కేసుపై కూడా పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నిష్పక్షపాత విచారణకు సహకరించాలని, కేంద్ర మంత్రి హోదాను ఉపయోగించి దర్యాప్తుపై ఒత్తిడి తీసుకురావొద్దని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.




పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని, దోషులకు తప్పకుండా శిక్ష పడాలని స్పష్టం చేశారు. కుల గణన అంశాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే దేశవ్యాప్తంగా కుల గణనపై చర్చ మొదలైందని పేర్కొన్నారు. జనగణనలో బీసీల వివరాలు నమోదు చేయాలని కేంద్రాన్ని కోరినప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. తెలంగాణ బలహీన వర్గాలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడిందని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అలాంటి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని మత, రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజలను విభజించే రాజకీయాల కంటే అందరికీ సమాన హక్కులు కల్పించే రాజకీయాలు అవసరమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది

మొదటి పేజీ తరువాయి



అందుబాటులో ఉంటానని తెలిపారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రధాని మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దేశవ్యాప్తంగా బీజేపీ మరింత బలపడుతోందని ఈటల అన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలో నుంచి బయటపడాలన్నా, రైతులు, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలన్నా బీజేపీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు ఆశీర్వదిస్తే మెచ్చే పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును ఈటల గుర్తు చేశారు. విదేశీ మారకద్రవ్యం వృథా కాకుండా చూసుకోవాలని ప్రధాని కోరుతున్నారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ప్రభావం కారణంగా అమెరికాలో కూడా పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగాయని వివరించారు. దేశ పరిస్థితులు ఎంత గంభీరంగా ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. “మేక్ ఇన్ ఇండియా”, “మేడ్ ఇన్ ఇండియా” లక్ష్యాలతో దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయ ప్రత్యర్థులపై కూడా ఈటల రాజేందర్ విమర్శలు గుప్పించారు. ప్రధాని రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడిగి, తర్వాత విమర్శలు చేయడం సరికాదన్నారు. గతంలో కేసీఆర్ కూడా మోదీని ప్రశంసించి, తర్వాత విమర్శలు చేశారని గుర్తు చేశారు. “అలా మాట్లాడిన కేసీఆర్ పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసు” అని వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయికాబట్టే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అధికారాలు వస్తాయి పోతాయి కానీ మాట శాశ్వతంగా నిలుస్తుందని రాజకీయ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.

# బండి భగీరథ్ పోక్సో కేసుపై సీఎం రేవంత్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి



నమోదు చేశారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12తో పాటు బీఎన్‌ఎస్ 74, 75 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.మరోవైపు బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారంటూ బండి భగీరథ్ కూడా కరీంనగర్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసు మరింత సంచలనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. వివిధ రాజకీయ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండగా, కేసు దర్యాప్తుపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు తర్వాత విచారణ మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# పెద్ద దస్తగిరి హత్య కేసులో నిత్యానందరెడ్డి లొంగుబాటు

**-20 రోజుల తర్వాత ఎస్పీ కార్యాలయంలో సరెండర్**
**-రూ.100 కోట్ల భూముల దస్తావేజులు స్వాధీనం**
**-భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల కోణంలో దర్యాప్తు**



కడప, మే 11 (మనప్రజాప్రతినిధి): కడప రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వైసీపీ కార్యకర్త, రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప మాజీ డిప్యూటీ మేయర్, వైసీపీ నేత నిత్యానందరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత 20 రోజులుగా పరారీలో ఉన్న ఆయన కోసం పోలీసులు ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు పొరుగు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆయన నేరుగా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. కొన్ని రోజుల క్రితం కడపలోని రిమ్స్ ఆసుపత్రి సమీపంలో పెద్ద దస్తగిరి దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా పట్టుబడిన నిందితులు, నిత్యానందరెడ్డి ఆదేశాల మేరకే హత్యకు పాల్పడ్డామని వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఈ కేసులో ఆయనను ప్రధాన సూత్రధారిగా గుర్తించి నిందితుల జాబితాలో చేర్చారు.నిత్యానందరెడ్డి పరారీలో ఉన్న సమయంలో పోలీసులు ఆయన నివాసంలో అర్ధరాత్రి ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ.100 కోట్ల విలువైన భూములకు సంబంధించిన కీలక దస్తావేజులు, రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. హత్య వెనుక కేవలం రాజకీయ విభేదాలే కాకుండా భారీ స్థాయిలో భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అధికార కూటమి నేతలు ఈ హత్య వెనుక పెద్దల హస్తం ఉందని ఆరోపిస్తుండగా, వైసీపీ నేతలు మాత్రం ఇది వ్యక్తిగత గ్రూపుల మధ్య జరిగిన వివాదమని వాదిస్తున్నారు. తమ పార్టీ నేతలను రాజకీయంగా ఇరికించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది.నిత్యానందరెడ్డి లొంగిపోవడంతో విచారణ మరింత వేగం పుంజుకునే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. హత్యకు సంబంధించిన అసలు కారణాలు, భూ లావాదేవీలు, ఇతర వ్యక్తుల పాత్రపై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో ఇంకా మరికొందరిపై కూడా అను మానాలు ఉన్నాయని సమాచారం. ఫోన్ కాల్ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, భూముల పత్రాలను పోలీసులు సవివరంగా పరిశీలిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు దర్యాప్తుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

# నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**-కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపణ**
**-పోక్సో కేసులో సెక్షన్లు మార్చారంటూ విమర్శలు**
**-దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరిక**




హైదరాబాద్, మే 11 (మనప్రజాప్రతినిధి): మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ నమోదైన కేసులో నిందితుడిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టే చేసి, అనంతరం సెక్షన్లు మార్చి కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు ఖండన వ్యక్తం చేస్తున్నారని పార్టీ నేతలు పేర్కొన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, బాధితురాలు రెండేళ్లుగా వేధింపులు ఎదుర్కొంటూ చివరకు తల్లిదండ్రులతో కలిసి పోలీసులను ఆశ్రయించినప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎవరైనా ప్రముఖులు నేరాల్లో పాల్గొంటే వారిపైనే కఠిన చర్యలు తీసుకోవాలని మాట్లాడారని, ఇప్పుడు అదే విషయంలో విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో ప్రభుత్వం బీజేపీ నాయకులను కాపాడే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల సమస్యలపై నిర్వహించిన సదస్సు సందర్భంగా పార్టీ నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారని గుర్తుచేశారు. అయితే మైనర్ బాలిక కేసులో మాత్రం పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.నేషనల్ కాంగ్రెస్ పార్టీ కూడా నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నిందితులను రక్షించే ధోరణిని ప్రజల్లోకి తీసుకెళ్తామని, దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. మరోవైపు కేసుకు సంబంధించిన ఆరోపణలపై అధికారికంగా పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించలేదు. దర్యాప్తు కొనసాగుతోందని మాత్రమే సమాచారం అందుతోంది.

# రేపు అనంతపురం జిల్లాలో జగన్ పర్యటన

**-యూరప్ పర్యటన తర్వాత తొలి జిల్లా సందర్శన**
**-పామిడిలో వివాహ రిసెప్షన్‌కు హాజరుకానున్న జగన్**
**-భారీ ఏర్పాట్లు చేస్తున్న వైసీపీ శ్రేణులు**



అనంతపురం, మే 11 (మనప్రజాప్రతినిధి): వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. యూరప్ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత ఆయన చేపడుతున్న తొలి జిల్లా పర్యటన కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జగన్ రాకను పురస్కరించుకుని స్థానికంగా పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం అనంతపురం జిల్లాలోని పామిడికి చేరుకోనున్న జగన్, ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అలాగే వైసీపీ నేత పామిడి వీరా కుమార్తె, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్‌పర్సన్ లిఖిత వివాహ

4

# స్టాలిన్‌ను కలిసిన సీఎం విజయ్

చెన్నై, మే 11 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడు నూతన ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ నేరుగా చెన్నైలోని స్టాలిన్ నివాసానికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తన నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి విజయ్‌కు స్టాలిన్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరూ పరస్పరం ఆలింగనం చేసుకుని స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. విజయ్‌ను స్టాలిన్ శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో స్టాలిన్ కుమారుడు, మాజీ మంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.తమిళనాడు రాజకీయాల్లో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యం

# బండి సంజయ్‌ను భర్తరఫ్ చేయాలి, కుమారుడిని అరెస్టు చేయాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ (భగీరథ్)పై మైనర్ బాలికపై లైంగిక వేధింపులు,అత్యాచార ఆరోపణలతో పోక్సో కేసు నమోదు కావడంపై తీవ్రంగా స్పందించారు.బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను తక్షణమే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని,ఆయన కుమారుడు సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు గత వారం పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. డిసెంబర్ 31న మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో భగీరథ్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. బీఎన్ఎస్ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో సెక్షన్లు 11, 12 కింద కేసు నమోదు చేశారు.అయితే భగీరథ్ తన వైపు నుంచి కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో కౌంటర్ ఫిర్యాదు చేశాడు. ఇది హనీ ట్రాప్‌గా,ఐదు కోట్ల బ్లాక్‌మెయిల్‌గా అభివర్ణించాడు. పోలీసులు రెండు ఫిర్యాదులపైనా విడివిడిగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, "మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కుమారుడి తండ్రిగా బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగడం సరికాదు.నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి లేదా కేంద్రం ఆయన్ను వెంటనే బర్తరఫ్ చేయాలి. బాలికకు న్యాయం జరగాలంటే స్వతంత్ర దర్యాప్తు అవసరం" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మహిళా నాయకులు ఈ సమస్యపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు.రాష్ట్ర హోం మంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి,ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు.బాధిత కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా కేంద్రమంత్రి బండి సంజయ్ మరియు రేవంత్ రెడ్డి దే బాధ్యత అన్నారు. అలాగే ఇక్కడ ఆడబిడ్డ,బాలిక కుటుంబం యొక్క రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ఆడబిడ్డకు ఎలాంటి అన్యాయం జరిగిన, హాని జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి ది, కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.బాధిత బాలిక కుటుంబం న్యాయం కోసం పోరాడుతోంది.ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరింత చర్చనీయాంశమవుతోంది.న్యాయవ్యవస్థ స్వతంత్రంగా దర్యాప్తు చేసి బాధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమం లో చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య,వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి,ఎండి ఇజాజ్ అహ్మద్,భూనాద్రి సురేష్,సదానందం,కోఆప్షన్ మెంబర్,చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు,నాయకులు ముస్త్యాల బాల నరసయ్య,బి రెడ్డి ఇన్నారెడ్డి,అంకుగారి శ్రీధర్ రెడ్డి,పూర్మ వెంకటరెడ్డి,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,మాజీ ఎంపీపీ కర్ణాకర్,సర్పంచ్ దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి,వీరన్న పేట ఉప సర్పంచ్ బి.కిరణ్ కుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతి,మహిళా నాయకులు పచ్చిమడ్ల మానస,ఇతర బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వడ్లు జల్లిపట్టే యంత్రంలో చిక్కుకుని మహిళా కూలీ మృతి






మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.వడ్లు జల్లిపట్టే యంత్రంలో తల వెంట్రుకలు ఇరుక్కుని మహిళా కూలీ మృతి చెందిన హృదయ విధారక సంఘటన చేర్యాల మండలం కాశగుడిసెల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం కాశెగుడిశెలకు చెందిన షేక్ ఇమాంబీ(55) అనే మహిళ కూలీ ప్యాడి క్లీనర్ లో వడ్లు శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆమె తల వెంట్రుకలు యంత్రంలో చిక్కుకోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతురాలికి భర్త,నలుగురు కుమార్తెలు ఉన్నారు. కొన్ని నెలల క్రితమే ఆమె కుమారుడు కిడ్నీలు చెడిపోయి మరణించడంతో ఈ కుటుంబంలో మరోసారి తీవ్ర విషాదం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# బండి సంజయ్ కుమారుడిపై ఫోక్సో కేసు నమోదు అరెస్టు చెయ్యాలని డిమాండ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. మద్దూరు మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల శాఖ తరపున ప్రెస్ మీట్ నిర్వహించారు.బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై జరిపిన అత్యాచారం సంఘటనపై తీవ్రంగా స్పందించారు.ఫోక్సో చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలని,ఈ సంఘటనకు బండి సంజయ్ బాధ్యత వహించి హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,బీజేపీ బంధాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించకుండా,బాధిత మహిళకు త్వరిత న్యాయం చేయాలని మద్దూరు మండల శాఖ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్,దూలిమిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి పాల్గొని మాట్లాడారు.సర్పంచులు దామెర మల్లేశం,బర్మారాజ మల్లయ్య,కర్నె మనోహర్,గడిపె అనిల్‌మాజీ సర్పంచులు,వెంకట రమణా రెడ్డి,భాస్కర్ రెడ్డి,జీడి కంటి సుదర్శన్‌సొసైటీ డైరెక్టర్లు,మేక మల్లేశం ఉపసర్పంచులు,షకీల్, బాలరాజు, ఐలయ్య,రఘు,బిఆర్ఎస్ మండల నాయకులు,బాల్ రెడ్డి, మనోహర్,సిద్ధిక్, అశోక్,సతీష్,పవన్ మరియు ఇతరులునాయకులు మాట్లాడుతూ, "నిర్దోషులైన మైనర్ బాలికల భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వం బాధ్యత.రాజకీయ ప్రయోజనాల కోసం న్యాయాన్ని వాయిదా వేయకుండా తక్షణం చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా





మన ప్రజా ప్రతినిధి నపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణంలోని ఈడెన్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన దారబోయిన యాదమ్మ కృష్ణ దంపతులు కుమారుడు సంతోష్ కుమార్ విందు కార్యక్రమంకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ద్రవిడ రాజ్య దళపతిగా దళిత బిడ్డ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.తమిళనాడులో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఒక దళిత మాదిగ బిడ్డ జోసెఫ్ విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం యావత్ భారత దేశంలో ఉన్న దళితులందరికీ గర్వకారణం అని దళిత రత్న అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్ అన్నారు.ఒక నటుడిగా ఆయన సినీ ప్రస్థానంలో ఎంతోమంది అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకొని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఒక నటుడిగా సొంత పార్టీ స్థాపించి కేవలం రెండు సంవత్సరాల్లోనే అధికారాన్ని చేజిక్కించుకున్న జోసెఫ్ విజయ్ కి దేశ విదేశాల నుండి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా చేర్యాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది .ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల జిల్లా అధ్యక్షులు బుట్టి బిక్షపతి,దళిత సంఘాల నాయకులు కొండాపురం మధు, పెద్దింటి హరీష్ బాబు, ఎర్రమైసగల గణేష్, బుట్టి శ్రీనివాస్,నవీన్ కుమార్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రేటినా పెయింట్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా కొమ్ముల మల్లేశం నవీన్ లు ఏర్పాటు చేసిన రేటినా పెయింట్ షాప్ ను సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య,వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు గీతాంజలి, ఇజాజ్,సురేష్, సదానందం,నాయకులు ముస్త్యాల నాగేశ్వరరావు, అంకుగారి శ్రీధర్ రెడ్డి,ముస్త్యాల బాల నరసయ్య,పూర్మ వెంకట్ రెడ్డి,బురగోని తిరుపతి,బి రెడ్డి ఇన్నారెడ్డి,మహిళ నాయకులు పచ్చిమడ్ల మానస,ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బోధనతో నాణ్యమైన విద్య-భవిష్యతు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 11:99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫ్ పిఎస్ /ఐడిపిఎస్ బోధనతో నాణ్యమైన విద్య-భవిష్యత్తుకు నాంది అనే కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో, ఈ ఐఎఫ్ పిఎస్ , ఐడిపిఎస్, బోధనను ప్రవేశపెడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో - చేగుంట తహసీల్దార్ శివప్రసాద్,ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత , లెక్చరర్స్ శ్యాంసుందర్ అరవింద్ రెడ్డి,వెంకటేశ్వర్లు ,ప్రమోద్ కుమార్ -కంప్యూటర్ అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాన్ని ఆదుకున్న హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజక వర్గం.చేర్యాల మండలం,వేచరేణి గ్రామానికి చెందిన బిల్లం భూమయ్య (తండ్రి: రామయ్య) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన,ఆసుపత్రి ఖర్చుల భారం మోయలేక, సరైన వైద్యం అందక కన్నుమూశారు.భూమయ్య మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది.ఆయనకు ఐదు సంవత్సరాల చిన్న పాప ఉంది.ప్రస్తుతం ఆ ఇంట్లో కనీసం పూట గడవడానికి బియ్యం గానీ,ఇతర వనరులు గానీ లేవు.తన భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అతని భార్య,అయిదేళ్ల పసిపాపను పట్టుకుని దిక్కుతోచని స్థితిలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ను సంప్రదించడం జరిగింది.ఆ పాప భవిష్యత్తు,ఆకలితో ఆ కుటుంబం అలమటించకూడదని హెల్పింగ్ అండ్ స్వచ్ఛంద సంస్థ దాతల ద్వారా యాభై కేజీల బియ్యం రెండు నెలలకు సరిపడా కిరాణా సామాను మరియు పదివేల నగదు రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీల శివకుమార్ గుప్తా, అయిత సంపత్ కుమార్ గుప్తా,గందే వేణు గుప్త, తోట్టుపునూరి జగదీశ్వర్ గుప్తా, వేచరేణి గ్రామస్తులుయాసరేని లక్ష్మీపతి, దేవనబోయిన నర్సింలు,తాడురి మహేష్ ,ఏనుగుల యాదగిరి,కల్లాటి రమేష్,దేవనబోయిన సతీష్,ఏనుగుల శ్రీకాంత్,కల్లాటి రఘుపతి,పాల్గొన్నారు.

# రేపు అనంతపురం జిల్లాలో జగన్ పర్యటన



తరువాయి భాగం

వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. ఈ కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని పామిడిలో జరగనుంది.జగన్ పర్యటన నేపథ్యంలో పామిడి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన కీలక వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి. స్థానికంగా స్వాగత ఏర్పాట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జగన్ పర్యటన సజావుగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం జగన్ తిరిగి తాడేపల్లికి బయల్దేరనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యూరప్ పర్యటన అనంతరం ఆయన మొదటి ప్రజా కార్యక్రమం కావడంతో వైసీపీ శ్రేణులు ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయి.

# కార్యదర్శి,కొమురవెల్లి సర్పంచ్ భర్త




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ఏసీబీ వలకి చిక్కిన కొమురవెల్లి పంచాయతీ కార్యదర్శిపది వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ అధికారిసర్పంచ్ భర్త కూడా అరెస్టు.. సిద్దిపేట జిల్లాలో కలకలంసిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ భర్త ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.డ్రైనేజీ పైప్‌లైన్ తొలగింపు కోసం డిమాండ్ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. కొమురవెల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడి ప్లాట్‌లో గ్రామ పంచాయతీ వారు డ్రైనేజీ పైప్‌లైన్ వేశారు. ఆ పైప్‌లైన్‌ను అక్కడ నుంచి తొలగించాలనే అధికారిక పని కోసం పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు గౌడ్ (ఏూ-1) పది వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో సోమవారం పక్కా ప్రణాళికతో అధికారులు నిఘా పెట్టారు.సర్పంచ్ భర్త ద్వారా నగదు స్వీకరణసోమవారం సాయంత్రం 4.40 గంటల సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు దాడి చేశారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు (ఏూ-2) ఆ పది వేల రూపాయలను స్వీకరించారు.ఏసీబీ అధికారులు వారిద్దరినీ పట్టుకుని,వారి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.కోర్టులో హాజరు పరచనున్న అధికారులువిధి నిర్వహణలో అవినీతికి పాల్పడి, అనుచిత లబ్ధి పొందేందుకు ప్రయత్నించినందుకు గాను పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్, సర్పంచ్ భర్త అంజనేయులును అధికారులు అరెస్టు చేశారు.వారిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసుపై ప్రస్తుతం తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.



Press Note No. 70 Date: 11.05.2026

PANCHAYATH SECRETARY, KOMURAVELLI VILLAGE AND MANDAL, SIDDIPET DISTRICT IS IN ACB NET.

On 11.05.2026 at about 04.40 PM the Accused Officer (AO-1), Sri Gaddam Raju Goud, Panchayat Secretary of Komuravelli village, was caught red-handed at the GP Office when he demanded bribe an amount of Rs. 10,000/- and accepted through A-2 Sri Gollapalli Anjaneyulu, husband of Sarpanch Gollapalli Padma, for doing an official favour i.e. "for removal of the drainage pipeline laid by the Gram Panchayat in the complainant's plot at Komuravelli Village.

The tainted bribe amount of ₹10,000 was recovered from the possession of A-2. The AO has performed his public duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO-1 and A-2 are being arrested and produced before the Hon'ble II Addl. Spl. Judge for Trial of SPE & ACB Cases Court, at Hyderabad. The case is under investigation. The details of the complainant are withheld for security reasons.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)
In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government Offices and prominent public places to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
TG, Hyderabad.

# ఏపీఎంకు సమ్మె నోటీస్ ఇచ్చిన వివోఏలు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 11:రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, వివోఏ ల రాష్ట్ర కమిటీ మేరకు మే 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేపట్టినట్లు చేగుంట వివోఏ ల సంఘం సభ్యులు ప్రకటించారు సోమవారం మండల ఏపీఎం దుర్గాప్రసాద్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న విఓఏ లకు : కనీస వేతనం 20000వేలకు పెంచాలని.ఆరోగ్య హెల్త్ పాలసీ , పదోన్నతులు ఆరోగ్య బీమా, ట్యాబ్ స్వాకర్యంకల్పించాలనివిన్నవించారు .న్యాయమైన డిమాండ్ లు తీర్చక పోతే వెనక్కి తగ్గేది లేదని తెలిపారు ఈ కార్యక్రమం లో అవుబోతు స్వామి, భానుప్రయ్, కవిత, హారిక, అరుణ, పద్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కి రేవంత్ సర్కారు అండ



-భగీరథ్ ను కేసు నుంచి తప్పించేందుకు కుట్రలు
-ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులైనా అరెస్టు చేయరా
-మంత్రుల కొడుకులకు ఒకన్యాయం ఇతరులకు ఒక న్యాయమా
-వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలి
-రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 11 మే :ఇల్లంతకుంట లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మీడియా సమావేశంలో మాట్లాడుతూమైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన భగీరథ్ పై బాధితుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఫిర్యాదు చేసిన బాలికతో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పోక్సో కేసు కాకుండా సాధారణ కేసు నమోదు చేసి కేసు మొత్తాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రుల కొడుకుల కైతే ఒక న్యాయం... ఇతరులకు మరొక న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. వెంటనే బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. భగీరథ్ కేసులో ఇంకా జాప్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామని సిద్ధం వేణు హెచ్చరించారు.

# నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ప్రారంభం





నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు విద్యావారోత్సవాల మొదటిరోజున పాఠశాలలో నూతనంగా నిర్మించిన"సైన్స్ ల్యాబ్"ను ముఖ్యఅతిథిగా హాజరైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు మరియు పాఠశాల సమ్మర్ క్యాంపు నందు తమ వాయిద్యపరికరాలతో సంగీతవిభావరిని నిర్వహిస్తున్న వర్ధమాన కళాకారులు సుచిర్, అక్షిత్ లను అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగరాజు,ఎంపీడీవో శ్యామ్ సుందర్ రెడ్డి ఎంఈఓ ఎం బాలు మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్,యారవ లక్ష్మి మత్స్యశాఖ అధ్యక్షులు యామిని వీరయ్యలతో కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని సద్వినియోగ పరుచుకునేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు విద్యార్థుల సృజనను వెలికితీయుటకు,సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణకు సమ్మర్ క్యాంపులు ఎంతో తోడ్పడతాయని విద్యార్థులందరూ సద్వినియోగ పంచుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు,జానకి రాములు,నాగమణి,యాదగిరి బాలు వై జానయ్య బికోజి జి నాగేష్ ఆర్ రాజు సరస్వతి సరిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల, మే 11 :దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు పేర్కొన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం 12వ వార్డు చంద్రంపేటలో కోడం రేఖ శ్రీనివాస్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర దేవరాజు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న ఎంతో మంది నిరాశ్రయులకు ఈ పథకం ద్వారా సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కలగడం సంతోషకరం. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర నిర్మలతో పాటు కాంగ్రెస్ నాయకులు నూనె శ్రీనివాసు, కత్తెరపాక ఎల్లయ్య, కోడం నాగభూషణం, గుడిసెట్టి బాలరాజు, తడుక వెంకటేశం, మేన సత్యనారాయణ, సదుల గంగాధర్, కోలకని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వార్డ్ సభ్యులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 11:చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ లో ఉన్న ఏడుగురు వార్డు సభ్యులు, వివిధ పార్టీ లకు రాజీనామా చేసి సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు, వీరికి సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం చెప్పారు,, ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ మా గ్రామ ప్రజలు మమ్మల్ని నమ్మి, గెలిపించినందుకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, పలు అభివృద్ధి పథకాలకు, ఆకర్షణ అయి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి , నియోజకవర్గంలో గ్రామాభివృద్ధి కొరకై చేస్తున్న వంటి, సహాయ సహకారాలకు ఆకాశతులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ,ఇబ్రహీం పూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,నహీమ్, ఇబ్రహీంపూర్ వార్డు సభ్యులు మఠం నాగరాజ్ . నీల నర్సింలు.చాకలి శ్యామల నవీన్ . నీల మణెమ్మ బిక్షపతి, కుమ్మరి రమ్య రాజు, గుండమైన నవీన్, నెల్లూరి లక్ష్మీ కనకయ్య.తదితరులు పాల్గొన్నారు

ప్రజా ప్రతినిధి NEWS టి.వి
మన ప్రజాప్రతినిధి దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
మన ప్రజాప్రతినిధి దినపత్రిక ప్రింట్ మీడియా
ప్రజాప్రతినిధి టి.వీ ఛానల్‌లో
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలో
జిల్లా రిపోర్టర్లు,నియోజకవర్గాల వారిగా
మండల్ వారిగా రిపోర్టర్లు కావలెను
ఆసక్తిగలవారు సంప్రదించవలసిన
ఫోన్ నెంబర్
Contact:
8886565384

# మోడీ హైదరాబాద్ పర్యటన వల్ల....తెలంగాణ బీసీలకు ఒరిగింది ఏమిటి



హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన వల్ల తెలంగాణ లోని బీసీలకు ఒరిగింది ఏమిటి అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిజెపి శ్రేణులను సూటిగా ప్రశ్నించారు సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకులు కలిసి పాత్రికేయులకు మాట్లాడుతూ... గంటకు పైగా సాగిన ఆయన ప్రసంగంలో నస తప్ప పసలేదని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రాజకీయ రిజర్వేషన్ బిల్లుకు ఇక్కడ బిజెపి పార్టీ వారు మద్దతు తెలిపారని తీరా కేంద్రానికి పంపాక సంవత్సరకాలం గడిచిన ఎందుకు పెండింగ్లో ఉంచారో తెలంగాణ ప్రజలకు తెలియచెప్పితే బాగుండేదని బీసీల పట్ల ఎందుకు ఇంత కఠిన వైఖరి ఆవలంబిస్తున్నారో ఎందుకు జన గణనలో కుల గణన చేయకుండా కక్ష సాధిస్తున్నారో ఎందుకు తప్పించి తిరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు ఇప్పుడు గాని కుల గణన చేపట్టకపోతే బీసీలు మరో 10 ఏళ్లపాటు వెనుకబాటుతనానికి గురవుతారని ఈ విషయం బిజెపి పెద్దలకు తెలియదా అని రాష్ట్ర బిజెపి నేతలు మౌనం వీడి కేంద్రానికి చెందిన బిజెపి నేతలను ఒప్పించి కులగణను చేపట్టి తెలంగాణలో రానున్న ఎంపిటిసి ఎలక్షన్లో 42% రిజర్వేషన్ బిల్లు అమలు చేయించాకే ఈ రాష్ట్రంలో తిరగాలని ఆయన హితవు పలికారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నేదునూరి రాజమౌళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి నర్సయ్య ఉన్నారు